
పట్టు కోల్పోతున్న ప్రభుత్వ వైద్యం

- ప్రజారోగ్యంపై పట్టింపు కరువు.
- వేధిస్తున్న సిబ్బంది, మందుల కొరత
- ఆరోగ్య ఉప కేంద్రాలకు భవనాలు కరువు



ఇందల్వాయి: ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది కొరత, ఉపకేంద్రాలకు భవనాలు లేక, సమయానుసారం కార్యక్రమాలు చేపట్టక, పల్లెల్లో ఆరోగ్య సిబ్బంది సమయపాలన పాటించక ప్రభుత్వ వైద్యంపై ప్రజల్లో పట్టు సడలుతోంది. ఇందల్వాయి పీహెచ్‌సీ పరిధిలో 2 మండలాలు, 48 గ్రామాలు, 90 వేల జనాభా, 16 ఆరోగ్య ఉప కేంద్రాలున్నాయి. ఎక్కడా కూడా సరైన వసతులు లేక, సేవలు అందక ప్రజలు ప్రైవేటు వైద్యాన్ని ఆశ్రయిస్తూ ఆర్థికంగా కుదేలవుతున్నారు.

రోజువారి కార్యక్రమాలు ఇవే..

ఆరోగ్య శాఖ నిబంధనల ప్రకారం పల్లె దవాఖానాల్లో సోమవారం యువ క్లినిక్, మంగళవారం మాతాశిశు సంరక్షణ సేవలు,బుధ శనివారాలు పిల్లలకు టీకాలు,గురువారం వయోవృద్ధులకు చికిత్స,శుక్రవారం డ్రైడే నిర్వహణ కార్యక్రమాలు నిర్వహించాలి.సిబ్బంది లేమి,ఉన్నవారు సమయపాలన పాటించకపోవడం వల్ల ఇవి క్షేత్రస్థాయిలో సమగ్రంగా అమలు కావడం లేదనే విమర్శలున్నాయి.

పర్యవేక్షణ, ప్రచారం రెండూ లేవు..

ఆరోగ్య ఉప కేంద్రాలలో ప్రభుత్వ వైద్య సేవలపై ఉన్నత అధికారుల పర్యవేక్షణ, స్థానిక సిబ్బంది సీజనల్ వ్యాధులపై ప్రజలకు కల్పించాల్సిన అవగాహన, ప్రభుత్వ వైద్యంపై ప్రచారణ కరువై సేవలు నానాటికి నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. ఏఎన్‌ఎంలు ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళ్తారో ప్రజలకు తెలియడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ప్రధాన సమస్యలు ఇవే...

ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మాసిస్టు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రతి ఆరోగ్య ఉప కేంద్రంలో ఫస్ట్ ఏఎన్ఎం, సెకండ్ ఏఎన్ఎం ఉండాల్సి ఉండగా ఫస్ట్ ఏఎన్ఎం పోస్టులు 6 ఖాళీగా ఉన్నాయి. 16 సబ్ సెంటర్లకి ఆరు సెంటర్లకి మాత్రమే సొంత భవనాలుండగా మరో ఆరింటికి భవనాలు లేక వసతులు లేని అద్దె భవనాల్లో, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో వైద్య సేవలు అందిస్తున్నారు. మరో నాలుగు సెంటర్లలో భవనాలు నిర్మాణ దశలో ఉన్నా.. నిధుల లేమితో నత్త నడకన పనులు సాగుతున్నాయి.

పర్యవేక్షణ పెంచితేనే ఉత్తమం



పీహెచ్‌సీతో పాటు ఆరోగ్య ఉప కేంద్రాల్లో సిబ్బంది హాజరు, అందిస్తున్న వైద్య సేవలను నిత్యం పర్యవేక్షించాలి. రోగులకు అందించాల్సిన చికిత్స, సీజనల్ వ్యాధులపై కల్పించాల్సిన ప్రచారంపై ఏఎన్ఎంలకు శిక్షణ ఇవ్వాలి. అన్ని వ్యాధులకు మందులు అందుబాటులో ఉంచాలి. ప్రభుత్వ వైద్యంపై ప్రజల్లో నమ్మకం కలిగేలా కృషి చేయాలి. – మెండె అశోక్, ఇందల్వాయి

శిక్షణ, పర్యవేక్షణ చేపడుతున్నాం

ఆరోగ్య కేంద్రం పరిధిలో సీజనల్ వ్యాధులు, అందించాల్సిన వైద్య సేవలపై సిబ్బందికి అవగాహన కల్పిస్తున్నాం. ఆరోగ్య ఉప కేంద్రాల్లో సిబ్బంది హాజరుపై నిత్యం పర్యవేక్షణ ఉంది. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటాం. ఆరోగ్య కేంద్రాల్లో అందే అధునాతన వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలి. – సుశాంత్ రెడ్డి, ప్రధాన వైద్యుడు, ఇందల్వాయి పీహెచ్‌సీ

రోడ్డుపై అడ్డంగా పడిపోయిన మర్రిచెట్టు



డిచ్‌పల్లి రైల్వే స్టేషన్ నుంచి ఆర్మూర్ వెళ్లే రోడ్డుపై పడ్డ మర్రి చెట్టు

డిచ్‌పల్లి: డిచ్‌పల్లి రైల్వే స్టేషన్ ఎదురుగా డిచ్‌పల్లి– ఆర్మూర్ వెళ్లే రోడ్డుపై రెయిన్‌బో హోమ్స్ సమీపంలో ఆదివారం మధ్యాహ్నం మర్రి చెట్టు పడిపోయింది. దీంతో డిచ్‌పల్లి నుంచి సీఎంసీ వైపు, అటువైపు నుంచి డిచ్‌పల్లికి వచ్చే వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ఆదివారం కావడంతో అధికారులు ఎవరూ అందుబాటులో లేక రోడ్డుపై పడిన చెట్టు రాత్రి వరకు అలాగే ఉండిపోయింది.

ప్రమాదకరంగా మూల మలుపులు

- రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరిగిన చెట్లు
- సూచిక బోర్డులు కరువు
- ఇబ్బంది పడుతున్న వాహనదారులు
- పట్టించుకోని అధికారులు



వాడి శివారులోని మూలమలుపు వద్ద ఇరువైపులా పెరిగిన చెట్ల కొమ్మలు

ధర్పల్లి : నిత్యం వాహనదారుల రాకపోకలతో రద్దీగా ఉండే రోడ్ల మూల మూలమలుపులతో ప్రమాదంగా మారాయి. గత ప్రభుత్వం రోడ్డుకు ఇరువైపులా హరితహారంలో భాగంగా పెట్టిన చెట్లు రోడ్డు సగభాగం వరకు విస్తరించాయి. దీంతో వాహనదారులు మూల మలుపుల వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో ప్రమాదాలకు గురవుతున్నారు. మూలమలుపుల వద్ద సూచిక బోర్డులు లేకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి

ధర్పల్లి మండలంలోని హోన్నాజీపేట్, వాడి గ్రామానికి వెళ్లే మార్గంలో పలుచోట్ల మూలమలుపులు ఉన్నాయి. చెట్లు, ముళ్ల పొదలు ఏపుగా పెరిగి చోట మూల మలుపు కనిపించని పరిస్థితి నెలకొంది. సిరికొండ మండలానికి చెందిన పలు గ్రామాల వాహనదారులు ధర్పల్లి మండల కేంద్రం పాటు జిల్లా కేంద్రానికి రాకపోకలు ఈ మార్గం గుండానే కొనసాగిస్తారు. హోన్నాజీపేట్ పెద్దమ్మ ఆలయం, వాడి గ్రామం వద్ద మూడు ప్రమాదకర మూల మలుపులు ఉన్నాయి. ఇక్కడ మూలమలుపుల వద్ద సూచిక బోర్డులు లేకపోవడంతో పాటు రోడ్డుకు ఇరువైపులా చెట్లు భారీగా పెరిగాయి. దీంతో వాహనదారులకు ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో ప్రమాదాలకు గురై ఆస్పత్రి పాలవుతున్నారు. ఈ మూల మలుపుల వద్ద గతంలో వాహనాలు ఢీకొని గాయపడ్డ పలువురు మృతి చెందిన ఘటనలు ఉన్నాయి. మూల మలుపుల వద్ద వాహనదారులకు రోడ్డు స్పష్టంగా కనిపించేలా చెట్ల కొమ్మలు, ముళ్ల పొదలు తొలగించి అధికారులు సూచిక బోర్డులను ఏర్పాటు చేయాల్సి ఉంది. అలాగే వేగ నియంత్రణకు రోడ్డుపై స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలి. ఇకనైనా అధికారులు స్పందించి ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

కొమ్మలను తొలగించాలి

మూల మలుపుల వద్ద వాహనదారులు ప్రమాదాల గురై ఆస్పత్రి పాలవుతున్నారు. మూల మలుపుల వద్ద ఉన్న చెట్ల కొమ్మలు, పొదలను వెంటనే తొలగించాలి. సంబంధిత అధికారులు చొరవ తీసుకొని హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలి. – బాలకిషన్, వాహనదారుడు, గడ్కోల్

ఎల్‌వోసీ అందజేత



నిజామాబాద్ రూరల్: జలాల్‌పూర్‌కి చెందిన గాంధారి లక్ష్మి కొన్నిరోజులుగా న్యుమోనియాతో బాధపడుతూ హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్య ఖర్చులకు కావలసిన డబ్బులు లేకపోవడంతో బాధిత కుటుంబ సభ్యులు ఆదివారం స్థానిక ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డిని సంప్రదించారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి చికిత్స కోసం రూ.5 లక్షల విలువైన ఎల్‌వోసీని మంజూరు చేయించారు. బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

రేపటి నుంచి భూభారతి రెవెన్యూ సదస్సులు

నిజామాబాద్ అర్బన్/నిజామాబాద్ రూరల్: నిజామాబాద్ ఉత్తర మండల పరిధిలో, రూరల్ మండల పరిధిలోని 19 గ్రామాల్లో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి తహసీల్దార్ విజయ్‌కాంత్ రావు, రూరల్ తహసీల్దార్ అనిరుధ్ ఒక ప్రకటనలో తెలిపారు. సీఎస్ఐ హైస్కూల్లో, అర్సపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. రూరల్ పరిధిలో ఈ నెల 17 వరకు భూ భారతి సర్వేలు నిర్వహించనున్నారు.

బల్దియాలో జెండా ఎగురవేయనున్న కలెక్టర్

నిజామాబాద్ సిటీ: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవానికి బల్దియా అధికారులు సిద్ధం చేశారు. సోమవారం నిర్వహించే అవతరణ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్, మున్సిపల్ కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్ రాజీవ్‌గాంధీ హనుమంతు జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు. సోమవారం ఉదయం 8 గంటలకు కార్పొరేషన్ ఉద్యోగులు, సిబ్బంది హాజరుకావాలని కమిషనర్ దిలీప్‌కుమార్ ఆదేశించారు.

క్లుప్తంగా

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



సిరికొండ: మండల కేంద్రంలో పలువురు బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు ఆదివారం పంపిణీ చేశారు. బూలీకి రూ.40 వేలు, నాగలక్ష్మీకి రూ.44 వేలు, సునీతకు రూ.20 వేలు, తిర్మలకు రూ.7 వేలు, సునీతకు రూ. 15 వేల చెక్కులను అందచేశారు.నాయకులు దేగాం సాయన్న, వంచ భాస్కర్‌రెడ్డి,దువ్వూరి భాస్కర్‌రెడ్డి,రమేష్, సలాం ,ముషీర్, గోదావరి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

సిరికొండ: మండల కేంద్రంలో కార్మిక శాఖ ఆధ్వర్యంలో లేబర్ కార్డు కలిగిన వారికి సీఎస్సీ హెల్త్ కేర్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాస్‌యాదవ్ 25 మందికి వైద్య పరీక్షలు చేపట్టారు. డీసీ సూర్య, సీసీ చందులాల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులను పర్మినెంట్ చేయాలి



ధర్పల్లి: రాష్ట్రంలోని గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచి, యుద్ధ ప్రతిపాదికన వారిని పర్మినెంట్ చేయాలని గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు దాసు డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి మాట్లాడారు. 2016 అక్టోబర్ 26న సుప్రీంకోర్టు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తీర్పు ఇచ్చినా కేంద్ర ప్రభుత్వం కోర్టు తీర్పును అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. కార్మికులందరికీ ప్రావిడెంట్ ఫండ్, ఈఎస్ఐ చట్టాలను అమలు చేయాలని కోరారు. నాయకులు బాలయ్య, గంగన్న శంకర్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కులను మోదీ సర్కారు హరిస్తోంది

నిజామాబాద్ సిటీ: కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తోందని టీయూసీఐ నాయకులు మండిపడ్డారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కోటగల్లి ఎన్ఆర్‌భవన్‌లో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా ప్రథమ మహాసభ నిర్వహించారు.టీయూసీఐ జెండాను జిల్లా ఉపాధ్యక్షులు ఎం. వెంకన్న ఆవిష్కరించారు. రాష్ట్ర అధ్యక్షులు వనమాల కృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యం మాట్లాడుతూ..మోదీ ప్రభుత్వ పాలనలో కార్మికుల జీవన ప్రమాణాలు పడిపోయాయన్నారు.నాయకులు నరేందర్,ముస్కె సుధాకర్, ఎం.వెంకన్న,డి.రాజేశ్వర్ పాల్గొన్నారు.

సస్పెండ్ గర్హనీయం

నిజామాబాద్ నాగారం: జహీరాబాద్‌లో ఇటీవలె జరిగిన ఘటనలో డాక్టర్లను సస్పెండ్ చేయడం హేయమైన చర్య అని, వారిని సస్పెండ్ చేయడాన్ని తెలంగాణ ప్రభుత్వ డాక్టర్ల అసోసియేషన్ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు నాగరాజు, రమేష్‌లు ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో మౌలిక వసతుల ఆడిట్ చేయాలన్నారు. పూర్తిస్థాయి న్యాయమైన విచారణ తరువాత శిక్షాత్మక చర్యలు తీసుకోవాలన్నారు.

అభినందనలు

నిజామాబాద్ సిటీ: కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, న్యాయవాది జీవీ రామకృష్ణకు రాష్ట్ర డిసిప్లినరీ కమిటీ సభ్యుడిగా నియమించడం పట్ల పీసీసీ డెలిగేట్ బాడ్సి శేఖర్ గౌడ్ ఆదివారం అభినందనలు తెలియజేశారు. శాలువాతో సన్మానించారు. పార్టీకోసం నిజాయితీతో పని చేసిన వారికి తప్పకుండా పదవులు వస్తాయన్నారు. ఈ పదవికి రామకృష్ణ పూర్తి న్యాయం చేస్తారని శేఖర్‌గౌడ్ ప్రశంసించారు. నాయకులు రాంభూపాల్‌రెడ్డి, నరేందర్ ఉన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	96,300	వెండి(కిలో)	1,01,000
22 క్యారెట్స్	88,892		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	200	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	12	24	గాజరుగడ్డ	30	60
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	30	50
బీరకాయ	60	80	దోసకాయ	15	30
దొండకాయ	20	40	ఆలుగడ్డ	30	50
బీన్నీసుకాయ	150	200	గోబిగడ్డ	10	20
కాకరకాయ	30	50	గోబిపువ్వు	30	50
వంకాయ	30	60	బీట్‌రూట్	30	50
పాలకూర	40	60	కరివేపాకు	40	60
మెంతికూర	50	80	చామగడ్డ	40	60
కొత్తిమీర	60	80	గోరుచిక్కుడు	40	60
పుదీనా	40	60	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	50	90	మామిడికాయ	30	50

–సుభాష్‌నగర్

సినిమాలు

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	ఖలేజా-10.25, 4.30, భైరవం-1.30, 7.35, 10.35
స్క్రీన్-2	ఘటికాచలం(తెలుగు)-11.00, ఖలేజా(తెలుగు)-1.30, 7.30, 10.30, షష్టిపూర్తి(తెలుగు)-4.35
స్క్రీన్-3	లవ్ కరు యా(హిందీ)-11.00, నరివెట్ట(తెలుగు)-1.30, ఘటికాచలం(తెలుగు)-4.20, సింగిల్(తెలుగు)-7.30, షష్టిపూర్తి(తెలుగు)-10.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	మిషన్ ఇంపాజిబుల్(ఇంగ్లీష్)-10.55, 7.20, కరాటే కిడ్ లెజెండ్స్(తెలుగు)-2.25, భూల్ చుక్ మాఫ్(హిందీ)-4.40, 10.50
స్క్రీన్-2	భూల్ చుక్ మాఫ్(హిందీ)-11.00, సింగిల్(తెలుగు)-1.40, 7.35, భైరవం(తెలుగు)-4.25,10.20
స్క్రీన్-3	కరాటే కిడ్ లెజెండ్స్(తెలుగు)-11.25, షష్టిపూర్తి(తెలుగు)-1.40, సింగిల్(తెలుగు)-4.50, కరాటే కిడ్ లెజెండ్స్(ఇంగ్లీష్)-7.45, 10.00
స్క్రీన్ -4	ఫైనల్ డెస్టినేషన్ బ్లడ్‌లైన్స్(తెలుగు)-11.05, 4.15, 10.20

శుభం(తెలుగు)-1.35 ఖలేజా(తెలుగు)-6.45

లలితామహల్ భైరవం **దేవి** కరాటే కిడ్ లెజెండ్స్

నటరాజ్ కేసరి చాప్టర్-2 **విజయ్** ఖలేజా

సంక్షిప్తం

కులవృత్తులను పరిరక్షించాలి

నిజామాబాద్ రూరల్: కుల వృత్తులను పరిరక్షించాలని తెలంగాణ నగర నాయీబ్రాహ్మణ దుకాణదారుల యూనియన్ నిజామాబాద్ అధ్యక్షుడు దేశాయి గంగాధర్ అన్నారు. ఆదివారం నగరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నాయీబ్రాహ్మణ కులస్తులు కులవృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ముందుకు వచ్చి నాయీబ్రాహ్మణ కులస్తులు పెట్టుకున్న దుకాణాలను అండగా ఉండి ఇతర కులస్తులు పెట్టుకున్న సెలూన్లు, కటింగ్ షాపులను వెంటనే ప్రభుత్వం తొలగించాలని డిమాండ్ చేశారు. కుల సభ్యులు సురేందర్, నగేష్, బాలస్వామి తదితరులున్నారు.

అధ్యాపకురాలి మృతికి సంతాపం

నిజామాబాద్‌అర్బన్: నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఇంగ్లీష్ అధ్యాపకురాలిగా పనిచేస్తున్న స్వర్ణ అనారోగ్యంతో హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది. దీంతో ఆదివారం జిల్లా ఇంటర్ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. జిల్లా ఇంటర్ అధికారి రవికుమార్ మాట్లాడుతూ.. మంచి అధ్యాపకురాలిగా గుర్తింపు తెచ్చుకున్న స్వర్ణ అకాల మరణం ఇంటర్ విద్యా వ్యవస్థకు తీరని లోటని అన్నారు. ప్రభుత్వ జూనియర్ అధ్యాపకుల సంఘం జిల్లా అధ్యక్షులు నర్సయ్య, పలువురు ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో జరిగిన సమావేశానికి బీసీ జిల్లా ప్రతినిధులు

నిజామాబాద్ నాగారం: హైదరాబాద్‌లో నిర్వహించిన బీసీ రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశానికి నిజామాబాద్ బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఆదివారం హాజరయ్యారు. సమావేశంలో సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణనను స్వాగతిస్తూ.. అదే విధంగా కేంద్రం బీసీ కులగణనకు సుముఖత వ్యక్తం చెయ్యడాన్ని కూడా స్వాగతించారు. సమావేశంలో వక్తలు మాట్లాడుతూ.. కేంద్రం వెంటనే 42 శాతం రిజర్వేషన్లను ఆమోదించాలని అన్నారు. నేతలు నరాల సుధాకర్, కరిపె రవీందర్, మాడవేడి వినోద్, కొయ్యాడ శంకర్, శ్రీలత,చంద్రమోహన్, పాల్గొన్నారు

రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ పెంచడంపై హర్షం



మాట్లాడుతున్న నూర్జహాన్

నిజామాబాద్ సిటీ: అంగన్వాడి ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచడంపై సీఐటీయూ కార్యదర్శి నూర్జహాన్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం జిల్లాకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆమె మాట్లాడారు. అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలపై సీఐటీయూ చేసిన పోరాటాలకు ప్రభుత్వం స్పందించి జీవో విడుదల చేసిందన్నారు. 2024 జులై 1 నుంచి రిటైర్మెంట్ అయిన అంగన్వాడీ ఉద్యోగులందరికీ ఈ నిబంధనలు వర్తింప చేయాలని కోరారు. నాయకులు స్వర్ణ, వాణి, జరీనా, సునీత పాల్గొన్నారు.

మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాడదాం



మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు

నిజామాబాద్ సిటీ: ప్రజల్లో విద్వేషాలను రెచ్చగొట్టేందుకే కులం, మతం అంటూ ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నారని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు మండిపడ్డారు. ఆదివారం నాందేవ్‌వాడలోని పార్టీ కార్యాలయంలో పార్టీ ముఖ్య కార్యకర్తలకు రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు సైకిలాబ్ బాబు కులం, మతం పార్టీపై అవగాహన, పార్టీ నిర్మాణం, కర్తవ్యాలు అనే అంశాలపైన కార్యకర్తలకు అవగాహన కల్పించారు. నాయకులు పెద్ది వెంకట రాములు, వెంకటేష్, నూర్జహాన్, శంకర్ గౌడ్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ వెలుగుల్లో క్లాక్ టవర్



నిజామాబాద్ గాంధీ గంజ్‌లోని క్లాక్ టవర్(గడియారం స్తంభం) మరమ్మతులకు నోచుకుంటోంది. సంస్థానాధీశురాలు శీలం జానకీబాయి 1905లో దీన్ని నిర్మించారు. నాలుగు ప్రత్యేక గడియారాలు ఏర్పాటు చేయించారు. ఇవి ఏళ్ల తరబడి సేవలందించాయి. తర్వాత ఎవరూ పట్టించుకోకపోవడంతో పాడయ్యాయి. గంజ్ భవనం సైతం బీటలు వారింది. నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన ముప్ప గంగారెడ్డి ప్రత్యేక చొరవచూపి.. భవన మరమ్మతులతో పాటు రంగులు, గడియారాల బాగు కోసం రూ.7 లక్షల నిధులు కేటాయించారు. రూ.4. 50 లక్షలతో 4 గడియారాలు తెప్పించి ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా క్లాక్ టవర్‌ను మిరిమిట్లు గొలుపే విద్యుత్ లైట్లతో అలంకరించారు.

– సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

గోసంగి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల అందజేత



ప్రతిభ చూపిన విద్యార్థులతో గోసంగి సంఘం రాష్ట్ర అధ్యక్షులు, సభ్యులు

నిజామాబాద్‌నాగారం: గోసంగి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నగరంలోని టీఎన్జీవోస్ భవన్‌లో ఆదివారం గోసంగి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు.సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంధం రాజేష్ మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన రాజీవ్ యువ వికాసం పథకంలో దళిత కులంలోనే అత్యంత వెనుకబడ్డ గోసంగి,బేడబుడగజంగం కులస్తులకు ఈ పథకం ద్వారా జీవనోపాధి పొందేలా చూడాలని కోరారు. తెలంగాణ విశ్వవిద్యాలయం అసోసియేట్ ప్రొఫెసర్ సరిత హాజరై మాట్లాడారు. చదువు ఒక్కటే మనిషి జీవితం మారుస్తుందన్నారు. విద్యార్థులను ఘనంగా సన్మానించారు. నేతలు నీరుగొండ బుచ్చన్న, మాజీ ఎంఈవో బి.సాయిలు,ప్రభుత్వ బాలికల కళాశాల ప్రిన్సిపాల్ గంధం బుద్ధిరాజు, రాసరి పెంటన్న, ఈర్నాల లక్ష్మణ్, గంగయ్య పాల్గొన్నారు.

ఘనంగా పోచమ్మ పండుగ



ధర్పల్లిలో బోనాలు తీసుకెళ్తున్న గ్రామస్తులు



పెద్దవాల్గోట్‌లో..

ధర్పల్లి: మండల కేంద్రంతో పాటు మైలారంలో పోచమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. బోనాలను డప్పు వాయిద్యాలు, పోతరాజుల విన్యాసాలతో ఊరేగింపుగా తీసుకెళ్లి గ్రామదేవతలకు సమర్పించారు. గ్రామదేవతలకు పూజలు చేశారు.

సిరికొండ: మండల కేంద్రంతో పాటు రావుట్ల, పెద్దవాల్గోట్, కొండూర్ తదితర గ్రామాల్లో పోచమ్మ పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. బోనాలను డప్పు వాయిద్యాల మధ్య ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవార్లకు సమర్పించారు. వర్షాలు బాగా కురిపించి పంటలు సమృద్ధిగా పండించాలని మొక్కుకున్నారు. పూజలు చేశారు.

వైభవంగా పెద్దమ్మ ఉత్సవాలు



కొలిప్యాక్‌లో పెద్దమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

జక్రాన్‌పల్లి: పడకల్, కొలిప్యాక్ గ్రామాల్లో ఆదివారం పెద్దమ్మ తల్లి బోనాల ఉత్సవాలను ముదిరాజ్ కులస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దమ్మ తల్లి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేపట్టారు. పడకల్‌లో ఉత్సవాలను పురస్కరించుకుని ముదిరాజ్ కులస్తులు వనభోజనాలకు వెళ్లి విందు ఆరగించారు. కుటుంబ సభ్యులతో కలిసి ఉత్సాహంగా గడిపారు. యాటకర్ల గణేష్, పోశెట్టి, జనార్దన్, విఠల్, పవన్, కాశీరాం, బొంగు సుదర్శన్,అశోక్, తదితరులు పాల్గొన్నారు.

గోశాలకు ఫ్యాన్‌లు అందజేత



ఫ్యాన్లు అందజేస్తున్న నేతలు

నిజామాబాద్ రూరల్: గోకుల్ గోసేవా సమితి ఇందూరు సభ్యులు, దాతల సహకారంతో 20 సీలింగ్ ఫ్యాన్‌లను భైంసా శ్రీగోరక్షణ సమితి గోశాలకు అందజేశారు. గోకుల్ గోసేవా సమి తి ఇందూరు అధ్యక్షుడు తొడుపునురి రామ్‌మోహన్ మాట్లాడుతూ... గోశాల కమిటీ వారి సేవలను ప్రశంసించి గోశాల కమిటీ అధ్యక్షు లు నిమ్మల ప్రవీణ్‌ను శాలువతో ఘనంగా స న్మానించారు. గోశాల కమిటీ సభ్యులు గందే ఆశోక్,నూకల సురేష్,దత్తు,కృష్ణదాస్, దయాకర్,శ్రీధర్,రవీందర్, తదితరులున్నారు.